REGD. No. HNL 18 ESTD: 1930 6-7-1990 శుక్రవారం రు. 1-50 లు

జమీన్‌రైతు

శుభాకాంక్షలు

రోటరీ డిస్ట్రిక్టు గవర్నరుగా శ్రీ జి.వి. రెడ్డి, ప్రెసిడెంటుగా డాక్టర్ ఎస్.సి. నరసింహులు, సెక్రటరీగా శ్రీ సి. మాలకొండయ్యగార్లు పదవీబాధ్యతలు స్వీకరించిన తరుణంలో మా శుభాకాంక్షలు.

-రొపెరియమ్ డి.సి. హరిబాబు

సంపుటి: 61 సంచిక 27 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

చెన్నారెడ్డి పరోక్షంలో మంత్రుల అవినీతి వీరవిహారం!

అసమ్మతీయులకు ఆశాభంగం!

రాజధాని రాజకీయాలలో గరవాసపు సందడి, స దంపం అదృశ్యమైపోయాయి. ఇది తుపాను వెలిసిన తర్వాత నిరామయ స్థితో, తుఫానుముందటి ప్రశాంతతో

● చెంగారెడ్డి ఇంట్లో సాయంత్రమయ్యేసరికి సంచులు నిండుతున్నాయి

● సారాయి వ్యాపారులు, కాంట్రాక్టర్లు కలిసి రాష్ట్రాన్ని కొల్లగొడ్తున్నారు

తెలియదు. కాని, వాతావరణం స్తబ్దుగావుంది. ఢిల్లీకివెళ్ళిన అసమ్మతినాయకులు, శాసన సభ్యులు తిరిగివచ్చారు. ఒక్క నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాత్రం ఇంకా హస్తినాపు పీఠంలో గస్తీ తిరుగుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అసమ్మతినాయకులకు పెద్ద ప్రోత్సాహం మిచ్చలేకపోవడం స్పష్టమైపోయింది. సంగీతం వెంకటరెడ్డి తన ఢిల్లీ యాత్ర సక్సెస్ అని ప్రకటించుకున్నా- ఆయనకు సంతోషం కల్గించే నిర్ణయాలేవీ అక్కడ తీసుకోలేదన్నది స్పష్టం. ఆయన తోటి ఢిల్లీవెళ్ళినఎమ్మెల్యేలు అసంతృప్తితో ముందుగానే తిరిగివచ్చేశారు.

శ్రీనివాసులురెడ్డిగారికి రాజీవ్‌గాంధీతో ఇంకా ఇంటర్వ్యూ లభించలేదు. రాష్ట్ర వ్యవహారాలచూసే హెచ్ కె ఎల్ భగత్‌ను కలవలేకపోయారు. ఢిల్లీలోవున్న ఆంధ్ర మాజీమంత్రులు వెంగళరావు, శివశంకర్, పి వి నరసింహారావులను మాత్రం కలిసి, తన ఆవేదన వెళ్ళగ్రక్కాడు. కాని ప్రస్తుత పరిస్థితులలో వారు ముగ్గురు చేయగల్గింది ఏమీలేదు. వెంగళరావుగారి ఢిల్లీ పర్యటనకు రాజకీయాలు ముడిపెట్టారు కాని అయన తన కుమారుడు, కోడలిని అమెరికాకు పంపించేపనిపైనేఢిల్లీ వెళ్ళారుతప్ప, ఒకరు పిలిస్తేకాదు.

చెన్నారెడ్డిగారు స్వదేశం తిరిగివచ్చే

చెన్నారెడ్డి రాక మళ్ళీ వాయిదా పడడంతో ఆరోగ్యంపై అనుమానాలు పెరుగుతున్నాయి

తేది మళ్ళీ వాయిదాపడింది. ముందు 10 అన్నారు; కంటి చికిత్సకోసం వారం వాయిదాఅని. తర్వాత 14 తేదిని నిర్ణయించారు. అప్పుడు 18 తేదిఅని చెప్పి న్నారు. ఆ తేదీ కూడా ఖాయమేమీకాదు ఆయన ఆరోగ్య పరిస్థితిపై హైదరాబాదుకు సక్రమమైన సమాచారం అందటంలేదు. శేఖర్‌రెడ్డి కూడా ఇంకా తిరిగి రాలేదు. ఆయన రాకకూడా వాయిదా పడడంతో చెన్నారెడ్డి అనారోగ్యం మళ్ళీ తిరగబెట్టిందేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి. రోశయ్య, నరసింహారెడ్డి, చెంగారెడ్డిలకు నిజంతెలిసు కాని చెప్పి వివ్వడంలేదు. ఏమిచెప్తే ఏమిఅంటారోనని కాదు ఏమీచెప్పకుండా దాటవేస్తున్నారు. పైగా ముఖ్యమంత్రి అక్కడ: రామిక్కడ వుండడం వారికి బలేదాన్సుగా వుంది.

చెంగారెడ్డిగారిఇంట్లో సాయంత్రమయ్యేసరికి సంచులు నిండిపోతున్నాయట. పొద్దుటికి కొత్త సంచులుకొంటున్నారట జలిజాబా నలభై దొంగల కథలోమాదిరి, ధనలక్ష్మి కాలియందెల గలగలల చప్పుడుతో ఓ పెళా సెసేమ్ చెప్పనిదే, ఏ ఫైలూ కదలక పడ లేదు. చెన్నారెడ్డిగారు ఒక్కొక్కరికి అరేడేసి శాఖలు అప్పచెప్పి పోవడంతో పైరవీ లేగకుండానే, కరెన్సీ కట్టలు పెరి

● శ్రీనివాసులురెడ్డి సంగీతలకు వట్టిమాటలు చెప్పి వెనక్కుపంపారు ఢిల్లీనాయకులు! వారియాత్ర వృథానే!

మాణం పెరిగిపోతున్నది. విధాన నిర్ణయాలు సైతం మంత్రుల స్థాయిలోనే జరిగిపోతున్నాయి. సంప్రదింపులు లేవు, చెప్పడాలేవు, అడిగేవారులేరు, అడిగింతు

—కొరవ 10వ పేజీలో

89 డిశంబరు 29 తేది శుభారంభం జరిపి 90 జూన్ 29 తేదితో అర్ధసంవత్సరం నిండిన శుభతరుణంలో, మా పురోభివృద్ధికి దోహదంచేసి ఆదరించిన సింహపురి చలనచిత్ర ప్రేక్షకులకు, తమ అమూల్యమైన చిత్రములను మా థియేటర్‌లో ప్రదర్శించడానికి అనుమతించిన డిస్ట్రిబ్యూటర్లకు, సహకరించిన సహ థియేటర్ యాజమాన్యాలకు, జిల్లా అధికార్లకు మా కృతజ్ఞతాంజలులు సమర్పిస్తున్నాము.



వెంకటరమణ 70

ఎయిర్ కన్డిషన్డ్ డీలక్స్ థియేటర్

దర్గామిట్ట - నెల్లూరు

ఈ ఆరునెలల్లో ఎంతో వ్యయప్రయాసలకోర్చి అన్నీ ఉత్తమచిత్రాలనే ప్రదర్శించి, నిరంతరాయంగా చల్లదన మిచ్చే ఎయిర్‌కన్డిషన్ సమకూర్చి, మాహాలును ప్రాంగణాన్ని పరిశుభ్రంగా వుంచి, ఆరోగ్య వాతావరణాన్ని కల్పించి, మీకు అతితక్కువ ఖర్చుతో ఎంతో విలువైన వినోదాన్ని కలుగజేశామని, ప్రతి ప్రదర్శనకు వెంకటరమణుడి దివ్యరూప దర్శనభాగ్యంతో మీకు ప్రశాంత మనఃస్థితిని చేకూర్చి మా వెంకటరమణను ఉన్నతంగా వుంచాలని కృషిచేశామని తెలుపుతూ మేముచేసిన వాగ్దానాలను నెరవేర్చామని సవినయంగా మనవిచేసుకొంటున్నాము.

ఇకముందుకూడా మీ ఆదరాభిమానాలను ఆశిస్తూ మీరు నచ్చే, మీరు మెచ్చే, ఉత్తమమైన ఇతర భాషా చిత్రాలనుకూడా ప్రదర్శించెదమని తెలియజేస్తూ వారానికొకసారైనా మీరు తప్పక విచ్చేయాలని కోరుతున్నాము.

నెల్లూరు దక్షిణప్రాంతం వారికి అనుకూలమైన థియేటర్

రాయలసీమ తరహాలో ఉదయగిరి ఉద్యమం!

ఉదయగిరి డివిజన్ ఉద్యోగులకు లైన్ డిపార్టుమెంట్లకు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా ఉదయగిరిలో ఒక ట్రెజరీ ఏర్పాటు చేయాలని ఉదయగిరి ఉద్యోగులు, ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారికి ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. ఈ ట్రెజరీ ఏర్పాటు వల్ల ఉదయగిరి డివిజన్ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారు ఎన్నికల ముందు ఉదయగిరి వచ్చినప్పుడు ఉదయగిరి ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ ట్రెజరీ ఏర్పాటు చేయడానికి ఉదయగిరి ప్రజలు ఎన్నో ఉద్యమాలు

జమీన్ రైతు

సహకార సంస్థల రద్దు

రాష్ట్రంలోని వేలాది సహకారసంస్థల నేతలు ఒక్క కలం పోటుతో ఇళ్ళకుపోయారు. పరీక్షిత్తుమహారాజు స్టయిల్‌లో చెన్నారెడ్డి గారు అమెరికాలోని అమూల్ గోదాంలో కూర్చుని సహకార సంస్థల స్వాహాయనమః అనగానే ఎక్కడెక్కడివారూ గద్దెలనుంచి క్రిందకు జారిపడిపోయారు.

సహకార సంస్థల కాలపరిమితిని ఐదేళ్ళనుంచి మూడేళ్ళకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు, ఒక కోణంనుండి చూస్తే ఉచితంగానే కన్పిస్తున్నది; మరొకదృష్టితోచూస్తే ప్రజాస్వామ్యం హత్యగా భావించవలసివస్తున్నది. 1987లో ఎన్నికలు జరిగి సహకార సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులందరూ మూడేళ్ళ కాలపరిమితికి ఎన్నికైనవారే. ఆ తర్వాత ఎన్టీఆర్ ప్రభుత్వం ఆ వ్యవధిని ఐదేళ్ళకు పెంచింది. ఆ నిర్ణయమూ రాజకీయమైనదే. రాష్ట్రంలోని అన్ని సహకార బ్యాంకులూ తమ పరమైవున్నప్పుడు, అనవసరంగా ఎన్నికలుపెట్టి రిస్కు తీసుకోవడంకంటే - తెలుగుదేశం పట్టును మరి కొంత కాలం పొడిగించడం మంచిదనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు మూడేళ్ళకాలానికి ఓట్లేసి గెల్పించిన నేతలకు, అధికార ప్రయోగంతో ఐదేళ్ళ పదవీయోగం కల్పించడం తప్పుకాబట్టి, ఈ ఆర్డినెన్సు సమంజసమైనదే!

కాని, ఈ నిర్ణయానికి కారణమదికాదు. తెలుగుదేశం స్వాధీనంలో వున్న సంస్థలను కాంగ్రెస్ పరం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఆర్డినెన్సు జారీచేసింది ప్రభుత్వం. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సంస్థల పాలకవర్గాలను, ప్రభుత్వంలోవు దేవారి చిత్తానుసారం దించివేయడం అన్యాయం. ప్రజలతోకూడిన పాలకవర్గాలను తొలగించి అధికారులకు అప్పచెప్పడం ఇంకా పెద్దనేరం. సహకార సంస్థలు పర్సన్ ఇన్‌చార్జిల పాలబడితే ఎట్లా శిథిలమైపోతాయో గతానుభవం చెప్తున్నది. అవినీతితో వారు సంస్థల మూలధనం పట్టిపీల్చి పిప్పిచేసి ఎన్నికైన కార్యవర్గాలు వచ్చేనాటికి ఖాళీ ఖజానాను అప్పచెప్పడం మనంచూసిందే!

చెన్నారెడ్డిగారు ఏ ఉద్దేశ్యంతో ఈ ఆర్డినెన్సు జారీచేసినా - తక్షణం సహకార ఎన్నికలు ప్రకటించడం అవసరం. ఒక్కరోజు కూడా కాలయాపన చేయకుండా, ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించి, ఒకటి రెండు నెలలలో కొత్త కార్యవర్గాలు ప్రమాణస్వీకారం చేసే పరిస్థితి కల్పించాలి. సహకార, పంచాయతీరాజ్ సంస్థలకు చీటికి మాటికి మార్పులుచేసి, ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై నడవడం కాకుండా - అసెంబ్లీవలెనే నియమిత వ్యవధిలో ఎన్నికలు జరిపేందుకు పటిష్టమైన శాసనం చేయాలి. సభ్యత్వం, పోటీకి అర్హతానర్హతలు, పాలనాధికారాలు వందివాటిని ఆ శాసనంలో స్పష్టంగా నిర్వచించాలి. అప్పుడుకాని మౌలిక ఆశయసాధనకు కృషి జరపడం సాధ్యపడదు.

మక్కా మృత్యుద్వారం

పరమ పవిత్రమైన మక్కామసీదు సందర్శనకు వెళ్ళిన భక్తులలో 1500 మంది మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయం. అచంచల మత విశ్వాసంతో, అకుంఠితదీక్షతో, అనేక వ్యయప్రయాసలకోర్చి అల్లా కరుణా కటాక్ష వీక్షణాలతో జీవనసాఫల్యం పొందాలని వెళ్ళిన భక్తజనసందోహం ఆ పవిత్ర ప్రదేశంలోనే జీవనయాత్ర పరిసమాప్తికి లోనుకావడం హృదయాన్ని కలచివేస్తున్నది.

భక్తుల సౌకర్యార్థం, గుడారాలనుంచి పరమపవిత్ర మసీదు ఆవరణంలోకి సత్వరం చేరడానికి సౌదీ ప్రభుత్వం త్రవ్వించిన ఎయిర్ కండిషన్డ్ సొరంగమార్గంలో 1462 మంది మృతజీవులైనారు. భగవత్ సాక్షాత్కారానికి దగ్గరిదారిగా తలచిన ఆ పవిత్రద్వారమే వారిపాలిట మృత్యుద్వారంగా మారింది. సొరంగం సామర్థ్యానికి మించి భక్తులు లోపలకు ప్రవేశించడం, తొక్కిడి ఏర్పడడం, అదేసమయంలో ఎయిర్ కండిషనింగ్ యంత్రాలు పనిచేయక ఊపిరాడని పరిస్థితి ఏర్పడడం, ఆ గందరగోళంలో ఒకరిపై ఒకరు పడి, తొక్కిసలాట జరిగి చివరకు హతమారిపోవడం జరిగింది.

లక్షల సంఖ్యలో యాత్రికులు సందర్శించే, ప్రపంచంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రాన్ని ఇంత నిర్లక్ష్యంగా నిర్వహించడం అన్యాయం. సౌదీ ప్రభుత్వం భవిష్యత్తులోనైనా ఇటువంటి తొక్కిసలాట జరగకుండా పటిష్టమైన భద్రతాచర్యలు చేపట్టాలి

జమీన్ రైతు

6-7-1940

16 పేజీలు అణా

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

జిల్లాబోర్డులో ఎ. సి. సుబ్బారెడ్డికి ఇతర్లకు పొరపొచ్చాలొచ్చాయనీ, ఈ చిత్రంలో రెడ్డిగారు మునిసిపల్ అధ్యక్షతకు రాజీనామాను కాంగ్రెసు పార్టీకి పంపెనని తెలుస్తోంది.

మునిసిపల్ ఎన్నికలు మరో సంవత్సరం పొడిగించిన ఈ తరుణసమయంలో ఎందుకు రాజీనామా పెడుతున్నారో!

• • •

కాంగ్రెసుపార్టీ జిల్లాబోర్డు సభ్యుడు వెన్నెలకంటి గోపాలరావుగారు యుద్ధ పంపుకు చందా యిచ్చారని కొందరు కాంగ్రెసు వారు ఆక్షేపిస్తున్నారు. రేబాల దశరథరామిరెడ్డి తమ్ముడు పేరయ్య, వినగ రాఘవరెడ్డికి అవి భక్త సోదరులు పట్టిస్తే ఎందాయిస్తే లేని ఆక్షేపణ గోపాలరావుగారికి మాత్రం ఎందుకొచ్చింది.

• • •

ముత్తుకూరుదాక్టరు అక్కాపంతుల కొండయ్య విషయం ఆ పూర్తో విరారించాము. ఏమైనాగానీ రగ్గుజనంలో మాత్రం పావులారిటీలేదు.

అది సంపాదించుకోవయ్యా పంతులూ!

• • •

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

విచారణలేని నిర్బంధితులు

ప్రస్తుతం నెల్లూరు జైలులో 12 మందిని గవర్నమెంటు అరెస్టు చేసి విచారణలేకుండా పెట్టివున్నారు. వారి పేర్లకు ఎదురుగా గవర్నమెంటువారు A, B, C అనే అక్షరాలు వుదహరించి వారి నిర్బంధమునకు కారణాలను ప్రకటించారు.

అభిప్రాయాలు

జ. క.

ఇది బుటూరి వెంకటేశ్వరరావుగారి ప్రియా ఆకర్షణ వెలువడుతున్న సినిమా మాసపత్రిక. సినిమా కళారాధ

50 ఏళ్ల క్రితం ఈ వారం

నకు రంగాంబి తొలి పుష్పాలు ఎన్నున్నా వెగటుకావు.

కథాంజలి

వార్షిక సంచిక అన్నివిధాల బాగుంది.

ధన్యవాదాలు

అఖిలభారత కాంగ్రెసు శ్రీ కాలు శ్రీమతులు పొణకా కనకమ్మ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ

ఏనాటినుండో ఉత్కంఠిత సంకల్పం ఎందరో కాంగ్రెసు పెద్దలను ప్రోత్సహించిన ఉద్యమం, తుదకు అఖిల భారత కాంగ్రెసు సభ వారివల్లనే సఫలమై స్త్రీలకు ఏర్పాటుచేయించింది. అందుకు మా హృదయపూర్వక ధన్య వాదాలు సమర్పించుకుంటూ ఆ మహిళా నాయకురాళ్ళకు కాంగ్రెసు సేవ ఘనవిజయమునకు ప్రశంసగా ఆ శ్రీమతి మానవతి ఆ శ్రీమతి కృపాలిని దుర్గాబాయమ్మగారు స్వీకరించి ఆశీర్వాదం కోరుతూ ఆ రోజున మరి సంతోషం.

• • •

తెలుగుదేశమున తొలినాటకొరక హాస్యచిత్రం

తెనాలిదగ్గర ... సర్వం వరలక్ష్మి ప్రకటించిన 'బాలనాగమ్మ' చిత్రం ఎనిమిదివేల అడుగులలో పూర్తి అయిందనీ, దీనితో బాటు రోహిణీవారి 'తొండాం పెళ్ళి' ఆర్. ప్రకాష్‌గారు తీసే 'చదువుకున్నభార్య' ఈ మూడుచిత్రాలుకలిపి ఒక ప్రోగ్రాంగా విడుదల చేస్తారనీ తెలుస్తోంది.

కరెన్సీనోటు పడ్డందుకు అరెస్టు

పదిరూపాయలనోటు ఇచ్చి పంచదార ఇమ్మని అడుగగా ముస్లిం దుకాణదారుడు పదిరూపాయలు రాగి డబ్బు తీసుకోడానికి నిరాకరించాడు. ఇండియా రక్షణచట్టం క్రింద ఆముస్లిం దుకాణదార్లను తేరా పోలీసులు అరెస్టుచేశారు.

తెలుగుదేశంలో ఓడల కర్మాగారం

సింధియా స్టీమ్‌నావిగేషన్ కంపెనీ వారు విశాఖపట్నం హార్బరులో ఓడలు నిర్మించు కర్మాగారమును త్వరలో స్థాపించబోవుచున్నారు

కాంగ్రెస్ చేసిన తప్పు ప్రతిపక్షం చేస్తే ఒప్పుగా మారిపోతుందా?

''అగలేక మద్దెల ఓడన్న'' సామెతగా వుంది మన ప్రతిపక్షం వైఖరి. లేకుంటే కేంద్ర ప్రభుత్వం రైల్వేచార్జీలు, పోస్టల్ చార్జీలు, పెట్రోలు, డీజల్‌చార్జీలు విపరీతంగా పెంచింది. సామాన్య మానవుని నెత్తిన మోయలేనంత భారం వేసింది. దానిపై పిడిలేక రాష్ట్ర ప్రభుత్వం బస్సుచార్జీలను రెండు పైసలు పెంచింది. అదీ అన్యాయమే, లేదని చెప్పలేము. కాని తెలుగుదేశం దాని మిత్రపక్షాలు చార్జీల పెంపుపై నిరసన తెలియజేస్తూ బంద్ నిర్వహించడం మాత్రం సహించరాని విషయం. కేంద్రం పెంచిన వాటిపై ఈ ప్రతిపక్షాలు ఎందుకు నోరు మెదపడంలేదు. అక్కడ మాత్రం ప్రజలను చెప్పుతో కొట్టినా మిన్నకుండి, ఇక్కడ చేతితో కొడితే ఆగంచేయడం ఎంతవరకు సమంజసం? కేంద్రంలో కాంగ్రెస్ పరిపాలనలో వుండే టప్పుడు ప్రతిపక్షాలు ''బోఫోర్సు'' అనే బూచిని చూపించి రాజీవ్‌గాంధి ప్రభుత్వాన్ని రోత పట్టించాయి.

ఈదినం నేషనల్ ఫ్రంట్ లేస్తున్న పనేమిటి? ఆ బోఫోర్స్ ఫైళ్ళను పైకి రానీకుండా అణగద్రొక్కుతున్నది. ప్రతిపక్షంలోవున్న కాంగ్రెస్‌వారు దాని విషయం వెంటనే బయట పెట్టమని దుమ్మెత్తిపోస్తున్నారు. బోఫోర్స్ దొంగలెవరో ప్రతిపక్షాలవారేనని దీనివల్ల స్పష్టంగా తెలియడంలేదా? అదే మాదిరిగానే శ్రీరామ జన్మభూమి బాబ్రీ మసీదు వగైరా జాతీయ సమస్యలన్నీ పరిగి కేంద్ర ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోసేందుకు సిద్ధంగా వున్నాయి. మన యిల్లు చక్కబెట్టుకోకుండా యింకొకరి యింటిపై రాళ్ళు విసరడం సమంజసంకాదు. అందరి విషయాల్లో ప్రతిపక్షాలు సమన్వయంగా వ్యవహరిస్తే ప్రజలు హర్షిస్తారు. లేకుంటే చీదరించుకొంటారు.

నెల్లూరు —ఎస్. రామారావు

జనవాణి

జవహర్ భారతికి చెడురోజులు

కావలి జవహర్ భారతి స్వయం ప్రతిపత్తి కళాశాలం ప్రిన్సిపాల్‌గా శ్రీ జి. గోపాలకృష్ణమూర్తిగారు పదవీబాధ్యతలు స్వీకరించినపుడు మేడు వారిని గురించి ఆశించారు తరువాత చాల సౌమ్యుడనీ ప్రశంసించారు. కాని, గడచిన ఒక సంవత్సరంలో ప్రిన్సిపాల్‌గారివల్ల కాలేజీ ఎంత అపఖ్యాతి పొందిందో కావలి విద్యార్థులకు, పౌరులకు తెలుసు. దొంపోగారు, దుంగరాయశర్మగారు, రామానుజరావుగారిలాంటి మహోన్నతులు జవహర్ భారతి ప్రిన్సిపాల్‌గా వుండి దేశంలోనే ఆ కాలేజీకి ఒక ఉన్నతస్థానం కల్పించారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తి సిబ్బందిని, విద్యార్థులనుకూడా పరమ నీచంగా చూస్తున్నారు. సంస్కారరహితంగా ప్రవర్తిస్తున్నారు. ఒక విద్యార్థి ప్యాంట్

—తరువాత 10వ పేజీలో

ఇల్లు అమ్మబడును

నెల్లూరు పొగతోట, కస్తూరిదేవినగర్, డోర్ నెం. 16/1212 గల 120 అంకణముల స్థలం అందులోని 50 అంకణముల కట్టుబడి అమ్మబడును. వివరములకు అడ్రస్లో

పి. వి. రాఘవయ్య గాని

పి. వెంకటేశ్వర్లు విశాఖపట్నం, ఫోను: 69881 గాని

పి. వి. రంగయ్య - హైదరాబాద్ ఫోను: 664498

గాని విచారించండి.

టౌన్లలో కలరాచావులంటే

మునిసిపల్ అధికారులు చేసిన హత్యలు కాదా?

నెల్లూరు మునిసిపాలిటీకి పట్టిన అలసత్వ కాలుష్యానికి ముక్కుపచ్చలారని పసిపిల్లలు అన్యాయంగా ప్రాణాలు పోగొట్టుకున్నారని కౌన్సిలర్ శ్రీ తన్నీరు బసవయ్య ఆరోపిస్తున్నారు. బాలాజీనగర్ సమీపంలోని కాలువ గట్టువారి పరిసరాలలో మొన్న 2 తేదీ కలరాసోకి ఆర్ కా, రమేష్, రాగి అనే పిల్లలు మృతిచెందారని అందరూ పరోక్షంలో వసిలిక్షలే! వీరి మృతికి కారణం మునిసిపాలిటీ అలసత్వమే నన్నది శ్రీ బసవయ్య విమర్శ.

బాలాజీనగర్, ఎ. సి నగర్ ప్రాంతాలలో రాలాకాలంనుంచి వీధుల్లోని చెత్త చెదారం తీయుటంలేదట. సైడుకాలువలు శుభ్రపరచుటంలేదట పైపెచ్చు ఇళ్ళ మధ్యపారే పంటకాలువలోకి మురుగునీరు వదిలిపెట్టారట. ఫలితంగా, దోమలబాధ పెరిగిపోయింది భరించలేని వాసనతో ముక్కుపుటాలు పగిలిపోయేపరిస్థితి ఈగలు మసరలంతువచ్చి ఆర్యకైటిరంతెత్తి అనారోగ్యాన్ని వ్యాప్తిచేస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లుచెప్పినా ఫలితం కన్పించలేదు. ఒక్క ట్రాక్టరునూ రైలుకట్టదాటించి పంపలేదు చెత్త ఎత్తడానికి కనీసం తోవ్వరుండికూడాలేదు. కాలువల్లో ఏరేయా ఆయిల్ చల్లినపాపాన పోలేదు బాలాజీనగర్లో ఇప్పుడు మరే రయాజ్వరంలేని ఇల్లంటూలేదనడం అతిశయోక్తి కాదు. దోమలకు హై గ వర లేపోగింగ్ మెషీనును మునిసిపల్ గేటు అవతలికి ఎవ్వరూ పంపలేదు

వీటన్నింటి ఫలితంగా బాలాజీనగర్ నివాసయోగ్యమైన ప్రాంతంగాకాక, మున్సిపాలిటీ చెత్త చెల్లుతూదిబ్బయారై పోయింది. ఇంటింటా అనారోగ్యం తాండవిస్తున్నది. మలేరియాజ్వరం, దోమకాట్లు, కలరావంటి రోగాలు సర్వసాధారణ మైపోతున్నాయి. ఒక్క బసవయ్యేకాదు. బాలాజీనగర్లో ఎవర్ని కదిలించినా ఇదే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సింహపురి

మునిసిపాలిటీలో ఏ నిర్లక్ష్యాన్నయినా సహించవచ్చుగాని, చెత్తచెదారం తొలగించకుండా, టౌనును మురికి పట్టించడమూ మాత్రం క్షమించలేము. తమ మునిసిపల్ పరిధిలో కలరావంటి ప్రాణాంతక వ్యాధి ప్రబలిందంటే, అందుకు తమ నిర్లక్ష్యమే కారణమైతే అధికార్లకు సిగ్గువేయడంలేదా! జీతాలుమేస్తున్నందుకు ప్రజలకు సుఖాలు కల్పించలేకపోతే పోయారు, ప్రాణాలు తీయడం దారుణం కాదా! చెత్తతోలడం పేరుతో లక్షలకు లక్షలు బిల్లులు వ్రాసి దిగమింగిన ప్రబుద్ధులు, ఆ చెత్తే కొన్ని కుటుంబాలలో శోకాలను తయారుచేసున్నదని తెలిసి, సిగ్గుతో తలవంచుకోలేకపోతున్నారంటే — వీరినేమిచేయాలి ఎట్లా దండించాలి!

చేర్మన్గారూ - తమరివాపాలన వరకు అలంకరై పోయింది! చోటు పెత్తనం గుర్రం మూడు కాళ్ళమీద నడుస్తున్నట్లుగా వుంది మునిసిపాలిటీ! నిద్రమత్తు వదిలించుకోలేకపోతే భవిష్యత్తు అంధకార బంధురం కావడం ఖాయం.

గ్రంథాలయ కార్యదర్శికి ఉద్యోగుల కృతజ్ఞతలు

నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంస్థలో ఉద్యోగులు డి ఎ బకాయీలు, సరెండర్ లీవు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ వంటి సమస్యలను త్వరితగా పరిష్కరించిన కార్యదర్శి శ్రీ కె. రఘురామిరెడ్డికి, ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ నిడిగంటి రవీంద్రరావు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

జేసీస్ పోలియో చికిత్స

నెల్లూరు జూనియర్ ఛాంబర్ క్లబ్ ఇటీవలె రెడ్డిగుంటరోడ్డులోని అరుంధతీయ వాడలో ఉచిత పోలియో చికిత్సాశిబిరం నిర్వహించింది. ప్రారంభోత్సవ సభను క్లబ్ అధ్యక్షుడు శ్రీ డి. వి. సత్యనారా

—తరువ 8 వ పేజీలో



సామి దు గోపాలరెడ్డి కుమారుడు శ్రీధర్ రెడ్డి - లక్ష్మీ కిరణ్.
వీరి వివాహం ఇటీవలె నెల్లూరులో జరిగింది.

సణుగుడు

* విషం త్రాగి పెరుగుతున్న చేపలు
* ఐ ఎ ఎస్ అధికారులు చట్టానికతీతులా?

చేపలకూర అంటే నాకు చెప్పలేనంత లోలప్రియుడు అమితప్రీతి. మాస మైనా విసుగుపుట్టకుండిరాని, తినగతినగ చేపలపులుసు మరింత కమ్మగా తోస్తుందే తప్ప, వెగటు పుట్టదు చాలామందికి. నెల్లూరివాళ్ళు అందరివాడే చేపలకూర లేనిదే ముద్ద ఎత్తేవాడుకాదని ప్రతీతి వాటికి అలపుష్పాలనే అందమైన పేరుపెట్టింది ఆయనే నటుడు వల్లవరెడ్డి చంద్రశేఖర రెడ్డి ఇంట్లో దాలిలో చేపలకాన ఎప్పుడూ కుతకుతలాడుతూ వేరని చెప్పుండేవారు.

చేపల పెంపకం నెల్లూరు జిల్లా డెల్టా రైతాంగానికి ఒక వరప్రసాదంగా పరిణమించింది, వ్యవసాయంతో విసిగిపోయిన రైతులు దీన్ని దేవుడిచ్చినవరంగానే భావిస్తున్నారు; శ్రమలేకుండా లాభాల పంట పండించుకొంటున్నారు చేపల పెంపకం వచ్చినతర్వాత లోలప్రియులకూ కరువు తీరిపోయింది, ఇదివరకైతే చెరువుల్లో, కాలువల్లో దొరకాని తస్తేనే వారి అదృష్టము భాగ్యం. ఇప్పుడాబాధలేదు సంవత్సరం పొడుగునా ఏ రోజుకావాలంటే ఆ రోజు కోరినన్ని చేపలు చవకగాదొరుకుతున్నాయి. పల్లెటూళ్ళలో ఇదివరకు అనుకోని లక్షలాస్తే కరిమిపట్టి. కోడిని తెగనరికేవారు; ఇప్పుడు ఏ రాత్రి చుట్టాలొచ్చినా పొండ్లదగ్గరకుపోయి చేపలు తెచ్చి వండుతున్నారు. కోడిగ్రుడ్డు తెచ్చుకున్నంత సులభమైపోయింది, చేపలు తెప్పించడం.

అయితే మనమింత ప్రీతిగారి టున్న జలపుష్పాలు తమ కడుపునిండా విషం దాచుకొని, మనకడుపుల్లోకి దాన్ని ఇజెక్ట్ చేసి విషం తిన్నంత ప్రమాదకారులుగా తయారౌతున్నాయని తెలుస్తుంటే భయం కలుగుతున్నది! చేపల పెంపకంలో లాభాలు రాబట్టడానికి రైతులు క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండటంతో చాలా ఆందోళన కలుగుతున్నది! పెంపకంలో చేపలకు జబ్బుచేయకుండా పోయేటందుకు, ఎండోసల్ఫాన్ వంటి మందులు చల్లి కాపాడుకొంటున్నారు రైతులు. అత్యంత ప్రమాదకరమైన ఈ విష ద్రావకాలను వెనుక ముందు చూడకుండా, పవర్ స్ప్రేయర్లు పెట్టి మరీ నీళ్ళలో వదలుతున్నారు. ఆ పాషాణపు నీళ్ళను త్రాగి బ్రతుకుతున్నాయి చేపలు ఆ నీళ్ళతోపాటు వాటిలోపలకు పోయిన విషపు అవశేషాలు, వాటి శరీరాంలో నిక్షిప్తమైపోతాయి వాటిని తిన్నవారి శరీరాలకు నిరాటంకంగా బదిలీ అవుతాయి. దానివల్ల వచ్చే రోగాలు, కలిగే ప్రమాదాలు ఎవరైనా శాస్త్రవేత్తలు చెప్పవలసిందే!

డోలేంద్ర

తమ చేపలకు విషంపోసి పెంచడంలో రైతుల తప్పేమిలేదు; వ్యవసాయశాఖ అధికారులు తనదగ్గరకు వచ్చిన రైతులకు డాక్టర్లు ప్రిస్క్రిప్షన్లు వ్రాసినట్లు మోతాదులతోడ సహా క్రాక్ ద్రావకాన్ని వ్రాసిస్తున్నమే దారుణమైనవిషయం మనుషుల ఆరోగ్యానికి ఇదెంత ప్రమాదకరమైనదో తెలిసీ వారాపనిని నిస్సంకోచంగా చేసుకుంటూ పోతున్నారు.

చెరువుల్లో పెంచిన చేపలు తినవచ్చుంగే

—తరువ 8 వ పేజీలో

దయ్యం పట్టడం మానసిక రోగమే'

ఉన్నట్లుండి ఒక్కసారి తపణ్ణంపట్టి పల్లు మాట్లాడడం, వెంట్రుకలు విరబోసుకొని ఎగరడం చూచి దయ్యంపట్టిదని అంటూ వుంటారు. అసలు నిజానికి దయ్యాలు వున్నాయా? ఈ విధంగా రేయడం దయ్యం పట్టడమేనా?

శాస్త్రవేత్తల పరిశోధనలో దయ్యాలు అనేవి మన అపోహలు మాత్రమే అని నిర్ధారణ అయింది, అయితే ఈ విధంగా దయ్యంపట్టింది అని గందరగోళం చేయడం ఏమిటి? అందులోనూ స్త్రీలకు మాత్రమే రావడం ఏమిటి? దయ్యాన్ని వదలగొడతామంటూ భూతవైద్యులు చెప్పడం ఏమిటి అని పరిశీలిస్తే ఈ క్రింది కారణాలు వెల్లడైనాయి.

దయ్యంపట్టిందని ఎగరడం వంటిది హిస్టీరియా అనే మానసికవ్యాధి. మన దేశంలో స్త్రీకి వున్న సాంఘిక కట్టుబాట్ల వల్లనే స్త్రీలలో ఇది ఎక్కువగా కనుపిస్తున్నది. అభివృద్ధిచెందినదేశాలలో ఈజబ్బు చాలా అరుదుగా కనిపిస్తుంది ఎందుకంటే అక్కడ స్త్రీకి పురుషునితో సమానంగా

డాక్టర్ వి. ఎస్. రెడ్డి
ఎం. డి. ఎ. బి. ఎం. ఎస్,
సైకియా ట్రిస్ట్
పొగతోట - నెల్లూరు

స్వేచ్ఛవుంటుంది. ఈమానసికరోగం దాని కదే తగ్గే అవకాశం వుంది. భూతవైద్యం పనేలేదు వ్యాధి దానంతటదితగ్గగానే, అది తమ ప్రతాపమనిభూతవైద్యులు విర్రవీగుతుంటారు.

దయ్యం పట్టడమనే ఈ హిస్టీరియా వ్యాధి సాధారణంగా 15 సం॥ నుండి 30 సం॥ వయస్సు మధ్యలోవున్న స్త్రీలలో వస్తుంటుంది. మధ్యతరగతి లేక అంతకంటే తక్కువతరగతివారిలో ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తనమనస్సులోని బాధలను, సమస్యలను, ఆలోచనలను చెప్పుకోలేని లేక చెప్పుకొనే అవకాశం లేని వారిలో ఈ విధంగా దయ్యం పట్టడం, పట్టినసమయంలో వారు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కొంతవరకు తెలిసి, కొంతవరకు తెలియక వారి మనస్సులోని భావాలను వ్యక్తంచేయడం జరుగుతుంటుంది. ఇది తాత్కాలికమైనదే అయినా మరలా మరలా వచ్చే అవకాశంకూడా వుంది.

నివారణ

అన్నిటికన్నా ముఖ్యం స్త్రీలకున్న బాధలు, ఆలోచనలు, సమస్యలు బహిర్గతం చేసుకొనే వాతావరణం కల్పించగలగాలి. అటువంటి సాంఘిక పరిస్థితులు ఇప్పట్లో ఏర్పడే అవకాశం కన్పించడం లేదు.

దయ్యంపట్టే వ్యక్తి చుట్టుప్రక్కల వున్నవారిలో దెయ్యాలు వున్నాయి, అవ్వి వారు వదులుతుంది అనే అపోహలువీడాలి.

దయ్యం పట్టింది అని గందరగోళం చేస్తున్న వ్యక్తిని భూతవైద్యునికి చూపించి దయ్యాలు వున్నాయనేవారి నమ్మకాన్ని మరింత ఎక్కువ చేయకూడదు.

దయ్యంపట్టి ఎగురుతున్నవ్యక్తికి నిద్ర మాత్రలయిచ్చి నిద్రపుచ్చడం అన్నది తాత్కాలిక ఉపశమనమేకాని పూర్తినివారణకాదు.

దయ్యంపట్టింది (హిస్టీరియా) అనే జబ్బు వున్నవారు సైకియాట్రిస్టును సంప్రదించి పూర్తినివారణ పొందవచ్చును.





ప్రభుత్వ ఉద్యోగులకు సులభవాయిదా పద్ధతిపై లభించును

నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

అప్పుల రద్దు

రైతులకు పదివేల రూపాయల అప్పు రద్దు పథకం అమలుకు బ్యాంకులు సన్నాహాలు ప్రారంభించాయి. నెల్లూరు జిల్లా గత నాలుగైదేళ్ళుగా కరువు, తుఫాన్లకు గురౌతున్నందువల్ల అధికారికం రైతాంగం ఈ అవకాశాన్ని పూర్తిగా ప్రయోజనం పొందే అవకాశం కలుగుతున్నది. లాభ్యాలిక అంచనాల ప్రకారం, పెద్దూరు బ్యాంకుల లోని 80 కోట్ల రూపాయలవరకు అప్పులు రద్దయిపోతాయి. సహకార బ్యాంకులు వీటికి అదనం.

పత్రికోత్సవ సంచిక

అనూహ్యమైన ఆటంకాలు ఎదురై నందువల్ల జమీన్‌రైతు పత్రికోత్సవము, ప్రత్యేక సంచిక ఆలస్యమైపోయాయి. ఉత్సవం ఆగస్టులో జరుగుతుంది; సంచికా అప్పుడే వెలువడుతుంది. రచయితలు, ప్రకటనదాతలు ఈ ఆలస్యాన్ని మన్నించాలని కోరిక.

రామానాయుడుగారి జయంతి కూడా దానితో పాటే జరుగుతుంది.

సంపాదకుడు
జమీన్‌రైతు

అప్పుల రద్దు అర్థశాస్త్రంపై వైరాగ్యం... వారం వివరంగా మాట్లాడిస్తాం

సహకార సంస్థలు అధికార్ల స్వాధీనం

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలతో సహా 80కి పైగా సహకార సంస్థలు అధికార్ల స్వాధీనమై పోయాయి. 1 తేది ఉదయం కలెక్టర్‌గారు బ్యాంకు చార్జి తీసుకున్నారు. సకాలానికి గ్రామాలలో అందుబాటుకాక, పుస్తకాలు దొరకని సింగిల్ విండోలుకవ్వ, ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో కూడా పర్సన్ ఇన్‌చార్జిల నియామకం జరిగిపోయింది.

విప్లవకారుల భాషలో చెప్పాలంటే- రక్తపాత రహిత విప్లవమిది!

కాయకు కాయ చెల్లు

తెలుగుదేశం ప్రభుత్వం తొలగించిన పదవిని తిరిగా అధిష్ఠించాలనే తన పంతాన్ని హైకోర్టు తీర్పుద్వారా నెగ్గించుకున్నారు సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి.

సహకారసంస్థల పదవీకాలాన్ని మూడేళ్ళగా నిర్ణయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సుద్వారా చంద్రమోహనరెడ్డిని ఆ పదవిలో కొనసాగించరాదన్న తన అభీష్టాన్ని నెరవేర్చుకొన్నారు శ్రీ ఆనం వివేకానందరెడ్డి!

కాయకు కాయ చెల్లులోయింది. ఇప్పుడు ఇద్దరిమధ్యా జీరో. ఇరువురు కొత్త ఆటలు ప్రారంభించుకోవచ్చు.

రోటరీ గవర్నర్ ప్రమాణ స్వీకారం

రోటరీ జిల్లా గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ జె వి రెడ్డి 30 తేదీ టౌనుహాల్‌లో కమనీయంగా జరిగిన సభలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. మాజీగవర్నర్ శ్రీ సీలకంఠయ్యగారి చేతిమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సభలో వ్యవసాయ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్థనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాకు చెందిన వారు రోటరీ గవర్నర్‌గా ఎంపిక కావడం ఇది రెండవ సారి. ఇదివరకు గూడూరు క్లబ్‌కు చెందిన శ్రీ తారాచంద్ దుగార్ గవర్నర్‌గా వ్యవహరించారు. గవర్నర్‌గా తాను రాష్ట్రంలో తరిగిపోతున్న వన సంపదను పునరుజ్జీవింపజేసే కృషిలో నిమగ్నమౌతానని ప్రకటించారు శ్రీ జె వి రెడ్డి. తనకు ఈ ఉన్నత గౌరవం సంతరించిపెట్టిన నెల్లూరు క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు చెప్పారాయన.

ఈ సభలోనే నెల్లూరు క్లబ్ కొత్త కార్యవర్గానికి ఎంపికైన కోరా కోచింగ్ సెంటర్ నాగస్వామి డాక్టర్ ఎస్. వి. నరసింహులు (అధ్యక్షుడు) న్యాయవాది శ్రీ చిన్నకుల మాలకొండయ్య (కార్యదర్శి) లు చేరకూడా

—తరువ 8వ పేజీలో



రోటరీ గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న జె. వి. రెడ్డి: వేదికపైన మన వ్యవసాయమంత్రి ఎన్. జనార్థనరెడ్డి క్లబ్ కొత్త అధ్యక్షుడు డాక్టర్ నరసింహులు, కార్యదర్శి చిన్నకుల మాలకొండయ్య, గవర్నర్ దొడ్ల భరత్‌కుమార్ రెడ్డి.

ఆనం రామనారాయణ రెడ్డిని అంపశయ్యపై పవళింపజేశారు!

ఆడలేనివాన్ని, నాన్ని ఎట్టకేలకు జిల్లాతెలుగుదేశం కమిటీని నియమించారు ఎన్. టి. రామారావు. కొత్త కమిటీకి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి కన్వీనరు. సూళ్లూరుపేట మండలాధ్యక్షుడు శ్రీ వేనాటి మునిరెడ్డి, వెంకటగిరి మండలాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు, ఉదయగిరిలో ఓడిపోయిన తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కంభం విజయరామిరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి కుమారుడు శ్రీ పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి, చంద్రశేఖరనాయుడు గారి వెంకటగిరి హార్టికల్చరల్ ఎస్టేట్ మేనేజర్ (తెలుగులో చెప్పాలంటే 'కమతం తలమనిషి' అనాలేమో) శ్రీ రావి వెంకటయ్యచౌదరి, మాజీ తెలుగుదేశం రాష్ట్రకమిటీ కోశాధికారి గౌస్‌మొహిద్దీన్, దనెంకల చిన్నపరమానువు - జె. చెంచు రామయ్య కమిటీ సభ్యులు.

బయటనుంచి చూసేవారికి ఎన్. టి. రామారావు చాలా ఉదారబుద్ధితో, విశాల హృదయంతో ఆనంకుటుంబాన్ని గుర్తించి గౌరవించి రామనారాయణరెడ్డికి పెద్దరికం కట్టబెట్టినట్లుగా కన్పడుతుంది ఈ కన్వీనర్ పదవి. కాని ఆయన మాత్రం అంపశయ్యమీద బలవంతంగా తెచ్చి పండబెట్టినట్లు భావిస్తున్నట్లున్నారు. టి. వి. భారతంలో భీష్ముడివలె, తాను చావకుండా బ్రతకకుండా; మృతప్రాయంగా వున్న పార్టీని చావనివ్వకుండా, బ్రతకనివ్వకుండా నాలుగున్నరేళ్ళ తర్వాత వచ్చే ఎన్నికలవరకు కాలంగడపవలసివుంటుంది.

చేతులు రెండు వెనక్కు విరిచి కట్టి, నోటికిప్లాస్టర్ వేసి పంచభక్ష్యపరమాన్నాలు వడ్డించిన కంచంముందు కూర్చొబెడితే ఏమి జరుగుతుందో, ఈ కమిటీకి కన్వీనర్‌గా రామనారాయణరెడ్డిని నియమించినా అదే జరగబోతుంది. పేరుకు కన్వీనరనేకాని, కమిటీలోని సభ్యులెవరూ ఆయనమాట వినేవారులేరు! ఒక్కొక్కరిది ఒక్కొక్క దారి; ఒక్కొక్కరికి ఒక్కొక్క నాయకుడు; పైగా ఒకరికొకరికి చుక్కెదురు. కమిటీలో 90 శాతం ఆనం వ్యతిరేకులే. ధనెంకుల, జే గా లు రామనారాయణరెడ్డి ఎద్దెం అంటే, వసుధాదికేలి తద్దెం అన్నారం ధాయం. వెంకటయ్యచౌదరి వంటి వారు తమ్ముఁలన్నా, దగ్గాలన్నా చంద్రజాలు సందేశంకోసం ఎదురుచూస్తారు. తోంపైన్ను పనకు; తలపైన్ను ఓంకారకు కూచ్చుని తోకతే గుర్రం ఎట్లాపోతుందో. ఈ కమిటీ పరిస్థితి అట్లే వుంది.

పైగా ఆనం కుటుంబంలోనూ నియామకం పట్ల సంతృప్తిలేదు. రామనారాయణరెడ్డి ఈ పదవిని తమ సోదరుడు వివేకానందరెడ్డికివ్వాలని సూచించారు. తెలుగు పుట్టినప్పటినుంచి ఆ కాలంగాలు తప్ప,



అతింటివ పదవులేమీపొందలేని వివేకానందరెడ్డి లాస్ట్‌ఛాన్స్‌గా దీన్ని ప్రయత్నించినట్లున్నారు. కానీ రామారావుగారిదృష్టిలో వివేకానందరెడ్డికి తాను విధించిన అరణ్యవాసపు శిక్షాకాలం ఇంకా పూర్తయినట్లు లేదు. పైగా, రామనారాయణరెడ్డికి నాయకత్వ మప్పగిస్తే వసనులో కష్టాన్ని దిగమ్రింగుకొని పైకి నవ్వునటించగలడుగాని- వివేకానందరెడ్డి క్రింద పనిచేయాలంటేనూ కల్గినాదాలాముంది తెలుగుదేశం ప్రముఖులు నిప్పులమీద నిలబెట్టినట్లు అల్లాడిపోతారు. ఈ విషయంగ్రహించే ఎన్. టి. రామారావు ఉభయతారకమైన నిర్ణయం తీసుకున్నట్లున్నారు.

ఈ నిర్ణయంవల్ల జిల్లాలో తెలుగుదేశం పార్టీ ముక్కలుగా మూడు ముక్కలౌతుంది. ఆనం, బేగా, ధనెంకులబృందాలు స్పష్టంగా చీలిపోతాయి. పదకొండు సీట్లలోనూ ప్రజలచేత తిరస్కరించబడిన పార్టీపునరుజ్జీవనానికి ఈ పరిస్థితి ఏవిధంగా ఉపకరించగలదనుకున్నారో మరి. ఉన్న తెలుగుదేశం మండలాధ్యక్షులుకూడ అనధికారికంగా కాంగ్రెస్ తీర్థం స్వీకరించి, కొందరు జనార్థనరెడ్డి దాటిల్లో, ఇంకొందరు శ్రీనివాసులురెడ్డి ముంగిట్లో చేరిపోయి వున్నారు. వర్గాం అనుచరులుంన్న, మన

—తరువ 8 వ పేజీలో

పొలము-రొయ్యలపాండ్లు అమ్మబడును

నెల్లూరుజిల్లా మర్లాంగ్రామం దగ్గర రావిగుంటపాలెంవద్ద 10 ఎకరముల భూమి, అందులో 4 ఎకరముల రొయ్యల పెంపకమునకు త్రవ్వి వున్నది. అమ్మబడును వివరాలకు :

ఫోన్ : 247 నాయుడుపేట
పగడాల శ్రీనివాసులరెడ్డి
C/O. అర్చనా ట్రేడర్స్, నాయుడుపేట, నెల్లూరుజిల్లా

SUGUNAAdvt.

Nalanda Institute of English
14/73, Kapu Street Nellore.

A new batch will be commenced from 9-7-90. Coaching will be given in Spoken English Modern Grammar and Phonetics. Latest audio equipment will be used. It is very useful to the Degree and Intermediate students. Hurry up for admissions

P Veeranjaneyulu
M.A.B Ed,
Director.

శ్రీ కృష్ణ కోచింగ్ సెంటర్
RTC బస్టాండు ప్రక్కన, నెల్లూరు-3
Phones : 6035, 3959

- Junior Intermediate
- Senior Intermediate

MPC, BIPC,
English & Telugu Medium
&
EAMCET 1991

ఎంతో అనుభవం గడించిన లెక్చరర్లచే అత్యుత్తమ శిక్షణ
క్రమశిక్షణతోకూడిన విద్యాబోధన
మీ పిల్లల భవిష్యత్ అభివృద్ధికి మావద్ద చేర్పండి.
మీ పిల్లల పూర్తి బాధ్యతను మాకు వదలిపెట్టండి
మీరు నిశ్చింతగా వుండండి.

క్లాసులు ప్రారంభం 2-7-1990

అన్ని వివరములకు పై చిరునామాలో సంప్రదించండి

పొలము అమ్మబడును.

నెల్లూరుకు 18 మైళ్ళ దూరం, మైపాడు రోడ్, సోమరాజుపల్లి గ్రామములో 30 ఎకరాల పొలము అమ్మబడును. [illegible]

— [illegible] —

వి. రామలింగబాబురెడ్డి, తిక్కవరపు వెంకట్రామరెడ్డి
[illegible] సోమరాజుపల్లి
[illegible] (S o) నెల్లూరుజిల్లా (వయా) మైపాడు, నెల్లూరుజిల్లా

మద్రాసు నుండి గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టురాక

డా॥ కె.వి.ఎస్. ప్రకాష్ M.D. (Gen), D.M. (Gastro)

జీర్ణకోశము, ప్రేగులు, మరియు లివరు వ్యాధుల స్పెషలిస్టు
18-7-90 తేది ఆదివారం [illegible] నెల్లూరు వచ్చెదరు. [illegible]

సింధూర నర్సింగ్ హోమ్
దర్గామిట్ట, నెల్లూరు. ఫోను: 2045.



మమత ఎడ్యుకేషనల్ అకాడమి

ఇంగ్లీషు మీడియం విద్యాలయం
కలెక్టరాఫీసు ఎదురు,
ఆచారివీధి - నెల్లూరు.

"దారి త్రొక్కి - తెలిసి మ్రొక్కు" అన్నారు పెద్దలు. కనుక [illegible] మీ పిల్లల [illegible] అవకాశాన్ని మాకివ్వండి.

11-6-90 నుండి క్లాసులు ప్రారంభమైనవి.

LKG నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

హాస్టలు వసతి కలదు.

1 నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో కోచింగ్ క్లాసులు జరుగుచున్నవి. [illegible]
ఇంటర్ కోచింగ్ త్వరలో ప్రారంభించగలను.

ప్రొ. పి.ఎస్. కృష్ణమూర్తి శ్రీమతి నిర్మలాప్రభాకర్
డైరెక్టర్ హెడ్‌మిస్ట్రెస్

ARCHANA Ads.

ఆహ్వానము



శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం

గాంధీనగర్-నెల్లూరు.

నందు 7-7-90 తేది నుండి 14-7-90 వరకు
శ్రీ షిర్డీ సాయిబాబా గురుపూర్ణిమ
మహోత్సవములు జరుగును.

ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడినవి. [illegible]

— [illegible] —

[illegible]

నెల్లూరుముచ్చట్లు

(గత పేజీ తరువాయి)

శ్రీ సింగంశయ్య ప్రమాణం చేయించారు. [illegible] రోటరీ జిల్లా [illegible] శ్రీ [illegible] భరత్‌కుమార్‌రెడ్డి. [illegible] శ్రీ [illegible] గోపాలరెడ్డి [illegible] బాధ్యతలు స్వీకరించారు.

[illegible] శ్రీ భరత్‌కుమార్‌రెడ్డి [illegible] శ్రీ [illegible] రామిరెడ్డి నివేదిక చదివారు.

[illegible] గవర్నర్‌గా ఎంపిక [illegible] ప్రమాణస్వీకారోత్సవం [illegible] 1 తేది [illegible] 4 తేదికి [illegible]

రోటరీకేకాదు. [illegible] శ్రీ కె వి. రెడ్డి. [illegible] రోటరీ క్లబ్ [illegible]

కమీషనర్ పేచీ

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ శ్రీ [illegible] శ్రీ [illegible] రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ [illegible] రెడ్డిం [illegible] అంతిమ విజయం [illegible]

ఆత్మకూరు ఎమ్మెల్యే అమెరికా పయనం

ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందరరామరెడ్డి ఈరోజు (6 తేది) అమెరికా పయనమై వెళ్ళారు. అక్కడ 30 రోజులపాటు వుంటారు. ఆరోగ్య పరీక్షలే ఈ విదేశీయాత్ర ఉద్దేశ్యం.

సుందరరామరెడ్డిగారికి గత నెలలో స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. [illegible] మద్రాసు అపోలో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. అయినా, సందేహం లేకుండా వుండడానికి కాబోలు, అమెరికా వెళ్ళారు. అమెరికాలో సుందరరామరెడ్డి బంధువులు, స్నేహితులు అసంఖ్యాకంగా వున్నారు. ప్రసిద్ధ కార్డియాలజిస్ట్ వి. రామకృష్ణారెడ్డి ఆయన [illegible] నెల్లూరీయులుకూడా ఎందరో [illegible] సుందరరామరెడ్డి గారు కూడా [illegible] 28 తేది [illegible]

సుందరరామరెడ్డిగారు పరిపూర్ణ ఆరోగ్యవంతులై తిరిగిరావాలని ఆకాంక్షిస్తున్నాము.

సాయిమందిరంలో గురుపూర్ణిమ

నెల్లూరు షిర్డిసాయిబాబా మందిరంలో 7 తేది నుండి 14 వరకు గురుపూర్ణిమ మహోత్సవం జరుగుతుంది. [illegible]

